నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 321 | గురువారం, 16 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-







## న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** చింతల్‌లోని న్యూ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాస్కర్ రావు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రావు అరవింద్ హర్ష వర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్ వసుమతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు.

ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కాలేజ్ డైరెక్టర్లు మరియు అధ్యాపకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## కీసర సర్కిల్ లో అక్రమ నిర్మాణాల పై డీసీపీ, టిపిఓ సీరియస్..అక్రమ షెడ్ల నిర్మాణాల కూల్చివేతలు











**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర సర్కిల్ లోనీ జవహర్ నాగర్, మరియు కీసర నందు అనుమతులు లేకుండా కమర్షియల్ శెట్టర్ల అనథరైజ్డ్ షెడ్ల నిర్మాణాలు చేపట్టినా నేపథ్యం లో కీసర సర్కిల్ కమిషనర్ ఆదేశాల మేరకు టిపిఓ స్రవంతి మరియు ఏసిపి, ఫీల్డ్ అసిస్టెంట్ ల సమక్షంలో అనాథరైజ్డ్ నిర్మాణాలను జెసిబి సహాయం తో కూల్చడం జరిగింది. జిహెచ్ఎంసి కీసర సర్కిల్ ఆదాయానికి గండి కొట్టే విధంగా అనుమతులు పాటించకుండా నిర్మాణాలను చేపట్టినట్టయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కీసర సర్కిల్ కమిషనర్ వసంత డటిపిఓ స్రవంతి తెలిపారు.



## తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్వయంప్రతిపత్తి

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారి ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ సంస్థ కోవాలెంట్ లాబొరేటరీస్ కోసం జాబ్ డ్రైవ్ మీ నిర్వహించబడుతుంది. ఈ జాబ్ డ్రైవ్ 2026 ఏప్రిల్ 16వ తేదీన తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి లో నిర్వహించబడుతుంది. ఈ నియామక ప్రక్రియకు పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులు అర్హతలు 10వ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీపీజీ ఉత్తీర్ణులు. ఆసక్తి గలఅభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లు Original Certificates మరియు రెజ్యూమ్ తో నిర్దిష్ట తేదీన కళాశాలకు హాజరుకావలసిందిగా కోరడమైనది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం ప్రవీణ తెలియజేసారు.




## ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న జలమండలి అధికారులు

**జలమండలి జులుం: దాహార్తి తీర్చమంటే.. కనెక్షన్లే కట్ చేస్తారా**

**ఆరు నెలలుగా 'మురుగు' కష్టాలు.. ఫిర్యాదు చేస్తే అధికారుల వింత ప్రతీకారం!**

**కుత్బుల్లాపూర్‌లో అధికారుల నిర్లక్ష్యం.. పనులు అడ్డుకున్న బాధితులు.**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** వ్యవహరిస్తే ఇక సామాన్యుల గతేమిటి కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్-సుచిత్ర ప్రధాన రహదారి సమీపంలో ఉన్న పలు కుటుంబాల పరిస్థితి చూస్తే జలమండలి అధికారుల అరాచకం స్పష్టమవుతోంది. ఆరు నెలలుగా గుక్కెడు నీటి కోసం అలమటిస్తున్న బాధితులు, తమ గోడును వినిపిస్తే ఉన్న కనెక్షన్లనే పీకేసేందుకు సిబ్బంది సిద్ధపడటం ఇక్కడి అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా నిలుస్తోంది.

**మురుగు నీరే మాకు దిక్కా**

సంజీవయ్య నగర్, పద్మా నగర్ ఫేస్-2, వాజ్పేయి నగర్ కూడలి ప్రాంతాల్లోని ఇళ్లకు గత ఆరు నెలలుగా మంచినీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. పైప్‌లైన్లు లీకేజీ కావడంతో.. ఎప్పుడైనా నీళ్లు వచ్చినా అవి పట్టుమని పది నిమిషాలు కూడా రావడం లేదు. దురదృష్టవశాత్తూ ఆ వచ్చే కొద్దిపాటి నీరు కూడా మురుగు, పురుగులతో నిండి ఉండటంతో స్థానికులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కలుషిత నీరు తాగి చిన్నారులు, వృద్ధులు ఆసుపత్రుల పాలవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం గమనార్హం.

**పరిష్కారం అడిగితే.. శిక్ష వేస్తారా**

సమస్య తీవ్రతను తట్టుకోలేక స్థానికులు అధికారులను ఆశ్రయిస్తే, అక్కడ క్షేత్రస్థాయి సిబ్బంది ప్రదర్శించిన తీరు విస్తుగొలుపుతోంది. లీకేజీని అరికట్టి, పైప్‌లైన్‌ను శుభ్రం చేయాల్సిన సిబ్బంది.. ఫిర్యాదు చేసిన వారికే చుక్కలు చూపిస్తున్నారు. ఏకంగా ఉన్న నీటి కనెక్షన్లను కట్ చేసి, 'డమ్మీ' వేసి శాశ్వతంగా నీరు రాకుండా చేసేందుకు ప్రయత్నించారు. అంటే "నీరు రావట్లేదని చెబితే.. అసలు కనెక్షనే ఉండకూడదు" అనే తరహాలో అధికారుల తీరు ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మొండి వైఖరిని గమనించిన కాలనీవాసులు ఏకమై పనులను అడ్డుకున్నారు.

**నడిరోడ్డుపై మృత్యుకుహరం!**

కేవలం నీటి సమస్యే కాదు, అధికారుల నిర్లక్ష్యం రోడ్డుపై నడిచే వారి ప్రాణాల మీదకు తెస్తోంది. నెల క్రితం తవ్విన 4 అడుగుల లోతైన గుంతను అలాగే వదిలేశారు. కనీసం రక్షణ బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళల్లో వాహనదారులు ప్రాణభయంతో ప్రయాణిస్తున్నారు.

**స్థానికుల డిమాండ్:** "మేము పన్నులు చెల్లిస్తున్నా మాకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. ఫిర్యాదు చేస్తే కక్ష సాధింపులకు దిగుతున్నారు. తక్షణమే పైప్‌లైన్ బాగు చేసి, స్వచ్ఛమైన నీరు అందించాలి. ప్రమాదకరమైన గుంతను పూడ్చివేసి మా ప్రాణాలు కాపాడాలి."

**స్పందించాల్సిన ఉన్నతాధికారులు:** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కిందిస్థాయి సిబ్బందిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని 'విజన్ ఆంధ్ర' డిమాండ్ చేస్తోంది. తక్షణమే స్పందించి ఆ ఏడు కుటుంబాల దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## నమ్ముకున్న కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### చికిత్స కోసం లక్ష రూపాయల తక్షణ ఆర్థిక సహాయం



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తనను నమ్ముకున్న కార్యకర్తలకు, మద్దతుదారుల కష్టనష్టాల్లో వెన్నంటి నిలుస్తూ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్నారు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ దశాబ్దాలుగా ఎమ్మెల్యే జిఎంఆర్ అనుచరుడుగా కొనసాగుతున్నారు. నికార్సైన కార్యకర్తగా అనునిత్యం ఎమ్మెల్యే జిఎంఆర్ కోసం పనిచేసేవారు. ఇటీవల క్యాన్సర్ వ్యాధి సోకి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం ఉదయం యూసుబ్ నివాసానికి వెళ్లి పరామర్శించి.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని.. అండగా ఉంటానని భరోసా అందించారు. తక్షణ వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నిపుణులైన వైద్యులచే చర్చించి మెరుగైన వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా తన కష్ట నష్టాల్లో.. గెలుపు ఓటముల్లో.. తమ కుటుంబానికి అండగా నిలుస్తున్న ప్రతి కార్యకర్తకు వెన్నంటి నిలుస్తున్నామని తెలిపారు. నమ్ముకున్న నాయకుడు తన కష్టాల్లో అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని యూసుబ్ తెలిపారు.



# ఈసీఐఎల్ ఒమేగా డిగ్రీ విద్యార్థి భవాని మిస్సింగ్ కేసు నమోదు..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భరత్ నగర్ , కౌకూర్ కు చెందిన దొమ్మరి బేబీ వయసు 35 సంవత్సరాలు . ఆమె కూతురైన భవాని,ఏజ్:19 సంవత్సరాలు ప్రస్తుతం తను ఒమేగా డిగ్రీ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. తేదీ 13.04.2026 నుండి ఉదయం ఏడున్నర గంటలకు కాలేజీకి వెళుతున్నాను అనీ చెప్పి వెళ్ళింది. మరల తిరిగి ఇంటికి రాలేదు. తర్వాత తన తల్లి అయిన బేబీ ఈసీఐఎల్ లోని కాలేజీకి వెళ్లి తన కూతురు గురించి ఆరా తీయగా తన కూతురుకాలేజ్ కు రాలేదని యాజమాన్యం వారు చెప్పినారు . దీంతో భవాని గురించి చుట్టుపక్కల మరియు బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ కనపడలేదు. జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ లో కబేబీ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేస్ నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. అని పోలీస్ అధికారులు తెలిపారు.

# రాజకీయ అండదండలతో నాగారం డివిజన్ లో కమర్షియల్ శెట్టర్ల మరియు షెడ్ల నిర్మాణాలు...

### --- పట్టించుకొని ఘట్కేసర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్, డిసి..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ నాగారం నుండి రాంపల్లి మెయిన్ రోడ్ లో ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా వ్యాపార సముదాయంగా అక్రమ షెడ్ల నిర్మాణం జరుగుతుంది. ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ఫీల్డ్ ఆఫీసర్స్ మరియు టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్లు పట్టించుకోకుండా ఉండటాన్ని నాగారం డివిజన్ ప్రజలకు పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో రాంపల్లి మెయిన్ రోడ్డు రిక్వెల్ ఫర్డ్ స్కూల్ కమాన్ ఎదురుగా కమర్షియల్ షెటర్లను కూల్చినా అక్రమ నిర్మాణ షట్టర్ల స్థానంలో మళ్లీ కొత్తగా నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ఘట్కేసర్ టౌన్ ప్లానింగ్ మరియు కమిషనర్ కి ఫిర్యాదుల అందినా పట్టించుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలు మరింతగా పేట్రేగిపోతున్నాయి. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్ కి ఆదాయానికి భారీగా గండిపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనహర్వం. అందులోనూ రాజకీయ అండదండలతో అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్న కమిషనర్ పట్టించుకోవడం తో భయపడుతున్నారా లేక లంచాలకు తల వంచరా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇకనైనా ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# బీజేపీ అద్యక్షులు కొండా బోయిన నాగరాజు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం..



**జీవిత గమనానికి పారిశుధ్య కార్మికులు ముఖ్యం.. నాగరాజు యాదవ్**

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బీర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా 15/04/2026 బుధవారం రోజున ఉదయం బీజేపీ జాతీయ పార్టీ ఆదేశాల మేరకు నాగారం 5వ డివిజన్ ఆర్ఎల్ నాగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ అధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి మునిగంటి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దవరం లక్ష్మీ వేణుగోపాల్ మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ అధ్యక్షులు బుద్దవరం వేణుగోపాల్ 5వ డివిజన్ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి పోతం శెట్టి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు రామారం గిరి గౌడ్ కార్యదర్శి బొల్లపు సురేందర్ రెడ్డి కత్రోజు అశోక్ చారి రమాదేవి మధుగౌడ్ వినయ్ రెడ్డి ఏనుగు మునీశ్వర్ రెడ్డి పాల్గొని వక్తలు మాట్లాడుతు మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి పేర్కొన్నారు.

# అరైవ్ అలైవ్' సదస్సులో ఏసీపీ వెంకట్ రెడ్డి: ట్రాఫిక్ నియమాలపై శిఖర స్కూల్ విద్యార్థుల ప్రతిజ్ఞ







**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** రోడ్డు భద్రత అనేది కేవలం ఒక ప్రభుత్వ నిబంధన కాదు.. అది ప్రతి కుటుంబం యొక్క బాధ్యత అని జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మూడవ రోజు బుధవారం బౌరంపేట్‌లోని శిఖర ఇంటర్నేషనల్ స్కూల్‌లో "అరైవ్ అలైవ్" (Arrive Alive) ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వీడియోల ద్వారా కళ్ళకు కట్టినట్లు అవగాహన:** ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు క్షణకాలం పాటు చేసే చిన్న పొరపాట్ల వల్ల ఎలా సంభవిస్తాయో వివరించారు. హెల్మెట్ ధరించడం మాత్రమే కాదు, దాని స్ట్రాప్ (గొంతుజూ) సరిగా పెట్టుకోకపోవడం వల్ల కలిగే నష్టాలను వీడియోల ద్వారా ప్రదర్శించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**భావోద్వేగానికి గురిచేసిన విద్యార్థుల అనుభవాలు:** గతంలో రోడ్డు ప్రమాదాలకు గురైన కొందరు విద్యార్థులు ఈ వేదికపై తమ చేదు అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. తాము చేసిన చిన్న పొరపాట్ల వల్ల ఎంతటి ఇబ్బందులు పడ్డామో వివరించడం అక్కడున్న వారందరినీ ఆలోచింపజేసింది. అనంతరం విద్యార్థులందరితో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.


**పిల్లల లేఖలు.. తల్లిదండ్రులకు మార్గదర్శకాలు:** ఈ కార్యక్రమం ఒక వినూత్న అడుగుకు శ్రీకారం చుట్టింది. విద్యార్థులకు పోస్ట్ కార్డులను పంపిణీ చేసి, తమ తల్లిదండ్రులకు "మీరు రోడ్డు నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి రావాలి" అని లేఖలు రాయించారు. ఈ కార్డులను నేరుగా వారి ఇంటి చిరునామాలకు పోస్ట్ చేయాల్సిందిగా అధికారులు సూచించారు. తమ పిల్లల నుంచి వచ్చే ఈ విన్నపం తల్లిదండ్రులలో ఖచ్చితంగా మార్పు తెస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హేమలత , పాఠశాల ఉపాధ్యాయ బృందం, జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# కీసర సర్కిల్ అధికారులు సమయపాలన పాటించండి..

### కీసర సర్కిల్ లో పరిస్థితులు దారుణం..! సార్..ఆర్టిఐ బోర్డు ఏర్పాటు చేయండి









**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన కీసర మున్సిపాలిటీకి ఇప్పటికే 3 నెలలు గడిచినా, ఇప్పటికీ సమాచార హక్కు చట్టం రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం చాలా అనుమానాస్పదంగా ఉంది. మున్సిపాలిటీ కార్యాలయంలో పరిస్థితులు ఇలా ఉన్నాయి చూద్దాం ఉదయం 11:30--12 వరకు కూడా అధికారులు రారు ప్రజలు సమస్యలతో వచ్చినా సరైన స్పందన లేదు కమిషనర్ వారంలో 2 రోజులు మాత్రమే కీసరలో ఉంటారు. పని ఉంటే సిద్ధిపేటకి వెళ్లి కలవండి" అని చెప్పడం మరింత విచిత్రం. ప్రజల పరిస్థితి ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు ఇలాంటి సమస్యలు లేవు ఇప్పుడు అధికారులు అందుబాటులో లేక ప్రజలు తిరుగుతున్నారు. రైట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ బోర్డు ఎందుకు పెట్టడం లేదు అధికారులు సమయానికి ఎందుకు రావడం లేదు ప్రజల కోసం ఉన్న మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో లేకపోతే ఉపయోగమేంటి ఇది ప్రజల సమస్య... ప్రతి ఒక్కరు స్పందించాలి! సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి. లి కీసర మున్సిపాలిటీని సరిదిద్దాలి అని కీసర సర్కిల్ ప్రజలు ప్రసార మాధ్యమాల ద్వారా మరియు పత్రిక లకు మొర పెట్టుకుంటున్నారు. ఇకనైనా పరిస్థితిలు మార్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలుట్కోరుతున్నారు.

# మల్లాపూర్ అభివృద్ధి కి నిధులు విడుదల చేసినా సీఎం రేవంత్ రెడ్డి కి పాల అభిషేకం..

### ఎంపిఆర్ సహకారం తో అభివృద్ధి ధ్యేయంగా మల్లాపూర్ డివిజన్ పాల్గొన్నా మల్లాపూర్ డివిజన్ అద్యక్షులు సాయికిరణ్ గౌడ్



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం కాప్రా మండలం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందమూల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో బుధవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ రోడ్ నెంబర్ 3 మరియు రోడ్ నెంబర్ 15 కి సుమారు 13 లక్షల 50 వేల రూపాయలతో నూతన భూగర్భ డ్రైనేజీ మంజూరైన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్, సీనియర్ నాయకులునెమలి అనిల్ కుమార్ , సుదర్శన్ జమ్మిలా బేగం ఎస్వీ కిట్టు డివిజన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ ముజిబ్ రాజేష్ టిల్లు ముదిరాజ్ నవీన్ మనోహర్ శ్రీనివాస్ అన్వర్ అక్బర్ అను వినేష్ యాదవ్ ఉపేందర్ చారి ఫిరోజ్ శైలజ ఇంతియాజ్ సోనీ ఇర్షత్ భాను సునీత కాలనీ వాసులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

**రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ విహారయాత్రకు 15 లక్షల రూపాయల అందచేత.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**రామచంద్రావురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విహారయాత్ర కోసం 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన తెలిసిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు. గత దశాబ్ద కాలంగా పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు.. వారికి సొంత భవనం సైతం నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. తమ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెన్షనర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి, రాములు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా అక్రిడేటేషన్ సభ్యులుగా ఎన్నికైన టీయుడబ్ల్యూజే అధ్యక్షులు గడ్డమీద బాలరాజు



**కూకట్ పల్లి ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ )**వేడ్చల్ జిల్లా అక్రిడిటేషన్ సభ్యులు గా ఎనికైన జిల్లా టియుడబ్ల్యూజె అధ్యక్షులు గడ్డమీది బాలరాజు ఎన్నికైయ్యారు. జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనల మేరకు సమాచార శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాస్ఫూర్తి ఎడిటర్ గా పని చేస్తున్న ఆయన జిల్లాలో చిన్న పత్రికల ప్రతినిధిగా ఆయన ఎన్నికయ్యారు. ఆయన తో పాటు యూనియన్ ప్రతినిధులు గా మోతె వెంకట్ రెడ్డి, రామారావు, బిగ్ పేపర్ ప్రతినిధి గా సునీల్, మీడియం పేపర్ ప్రతినిధిగా దిశ రవి, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గా ప్రసాద్, భూపాల్ లు నియమితులైయ్యారు. త్వరలోనే సమావేశం నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిషన్ లు అందేలా చూస్తామామని వారు తెలిపారు.

# ఎల్లమ్మబండాలో వైభవపేతంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శోభాయాత్ర



**కూకట్ పల్లి ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ )** ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరుడు రాజు ఆధ్వర్యంలో ఎల్లమ్మబండలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ శోభాయాత్ర వైభవ్వేతంగా నిర్వహించరు . శోభాయాత్రను ముఖ్య అతిథిగా విచ్చేసిన పి ఏ సి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి జండా ఊపి ప్రారంభించరు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి రాజ్యాంగ సవరణలను విశ్లేషించి మన దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి భారతదేశ యువతకు ఆదర్శంగా ఉన్నారని ఆయన ఆశయాలను కొనసాగించే దిశగా యువతరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎల్లమ్మ బండ యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం...








**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం లక్ష్యంగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. ఇక మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబ వ్యవస్థకు మరియు సమాజానికి కలిగే హానికారక ప్రభావాల గురించి వివరంగా తెలియజేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసు శాఖ ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది.

# 'ఆరైవ్ ఆలైవ్' అవగాహన సదస్సులో పాల్గొన్న అదనపు డీసీపీ సుదర్శన్



**కూకట్ పల్లి ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి జెనెసిస్ పాఠశాలలో బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషన్ ఆధ్వర్యంలో 'ఆరైవ్ అలైవ్' సదస్సులో భాగంగా అవగాహన నిర్వహించారు . కూకట్ పల్లి అదనపు డీసీపీ సుదర్శన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవన విధానంలో మార్పులు, సరైన నిద్ర లేకపోవడం, తొందరగా వెళ్లాలనే ఆలోచనల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మానవ ప్రాణం ఎంతో అమూల్యమైనదని, దానిని కాపాడుకోవడం అలాగే తమపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. "స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని సురక్షితంగా ప్రయాణం సాగించాలని సూచించారు. హెల్మెట్ ధరిస్తే జుట్టు రాలిపోతుందనే అపోహతో కొందరు హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్నారని, అయితే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకే తీవ్రమైన ప్రమాదం పొంచి ఉంటుందని హెచ్చరించారు. విద్యార్థులు, యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ తరహా అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో జెనెసిస్ పాఠశాల విద్యార్థులు, కూకట్ పల్లి లా అండ్ ఆర్డర్ మరియు ట్రాఫిక్ , పోలీసులు , సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ఫుట్ పాత్ లను అక్రమిస్తే కఠిన చర్యలు.. ఘట్కేసర్ సర్కిల్ అధికారులు..



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నారపల్లి మజీద్ నుండి ఎం.జి.ఆర్ షాపింగ్ మాల్ వరకు (జాతీయ రహదారి) గల మేయిన్ రోడ్డుకు ఇరువైపుల గల ఫుట్‌హోపాత్ అక్రమణలను బుధవారం తేది:15.04.2026 న తొలగించటం జరిగినది. రోడ్డుకు ఇరువైపుల గల ఫుట్‌హోపాత్ పై ఉన్నటువంటి షాపు యజమానులు తిరిగి ఆక్రమణ చేసినా, పాదాచారులకు ఎలాంటి ఆటంకములు ఏర్పరచినా, జరిమానా విధించ బడునని మరియు ఘట్‌హోకేసర్ సర్కిల్ పరిధిలోని వివిధ మేయిన్ రోడ్డుహోలకు గల షాపు యజమానులు ముందస్తుగా ఆక్రమణలు స్వతహాగా తొలగించుకొనగలరని, లేని పిదప చట్ట ప్రకారము తగు చర్యలు తీసుకొనబడునని డిప్యూటీ కమిషనర్, ఎ. వాణి, ఘంట్‌హోకేసర్ సర్కిల్-06 హెచ్చరించనైనది. ఈ కార్యక్రమములో టి.పి.ఓ/ఎ.సి.పి రాజీవ్ రెడ్డి, స్థానిక ట్రాఫిక్ పోలీసు శాఖ , స్థానిక పోలీసు శాఖ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.








- దక్షిణాదిలో తీవ్ర ఉద్యమం తప్పదు
- హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం
- బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు
- అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాలి
- పార్లమెంట్‌లో ప్రాతినిధ్యాన్ని తగ్గించడం సమంజసం కాదు
- కేంద్రం ఆలోచన తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం
- ఎక్స్‌లో స్పష్టం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# డీలిమిటేషన్.. హైటెన్షన్!

## అన్యాయం చేస్తే ఊరుకోం

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గేలా డీలిమిటేషన్ జరిగితే, అది కేవలం ఒక రాజకీయ ప్రక్రియగానో లేక చట్ట సవరణగానో మిగిలిపోదని, మొత్తం దక్షిణ భారతదేశం అంతటా ఒక బలమైన ప్రజా ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. మూడేళ్ల క్రితం తాము తీసుకున్న దృఢమైన స్టాండ్‌కే కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. తామంతా గర్వించదగ్గ భారతీయులమని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న అత్యుత్తమ రాష్ట్రాల ప్రతినిధులమని కేటీఆర్ తెలిపారు. జనాభా నియంత్రణతో పాటు వివిధ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు, ఈ పునర్విభజన వల్ల రాజకీయంగా అన్యాయం జరగడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, వాటి ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

(వాస్తవ తెలంగాణ )

## దక్షిణాది హక్కుల కోసం పోరాటం..

దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటులో తమ ప్రజల స్వరాన్ని, ప్రతినిధిత్వాన్ని అణచివేయాలని చూస్తే తాము నిశ్శబ్దంగా చూస్తూ ఉండబోమని కేటీఆర్ స్పష్టం చేశారు. దక్షిణ భారతీయుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. "ఢిల్లీ పాలకులు తమ మాట వినాలని, బుద్ధి ప్రబలాలని ఆశిస్తున్నాం" అంటూ తన సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో పొలిటికల్ హీట్



### ఒకే రోజు రేవంత్, కేసీఆర్ టూర్

- కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిశీలించనున్న రేవంత్
- జగిత్యాలలో జీవన్‌రెడ్డి సభకు హాజరుకానున్న కేసీఆర్
- ప్రజాసభలో కీలక సందేశం ఇవ్వనున్న ముఖ్యమంత్రి
- రెండున్నరేళ్ల తర్వాత ప్రజల్లోకి గులాబీ దళపతి
- ప్రముఖ నేతల పర్యటనలతో మరింత ఆసక్తి

(వాస్తవ తెలంగాణ ) తెలంగాణ రాజకీయాలు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ తిరుగుతున్నాయి. ఈ నెల 20న ఒకే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం లో పర్యటించనున్న వేళ, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జగిత్యాలలో భారీ బహిరంగ సభకు హాజరవ్వడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎండల తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమయంలో, రాజకీయ వాతావరణం కూడా వేడెక్కుతోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ఆయుధంగా మారగా, ఇప్పుడు అదే ప్రాజెక్ట్ పై సమీక్షకు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రానున్నడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నెల 20న కాళేశ్వరం చేరుకోనున్న సీఎం రేవంత్ రెడ్డి, మేడిగడ్డ బ్యారేజ్, కన్నెపల్లి పంప్ హౌస్ ను పరిశీలించనున్నారు. ప్రాజెక్ట్ పనితీరుపై అధికారులు ఇచ్చే నివేదికలను సమీక్షించి, భవిష్యత్ చర్యలపై దిశా నిర్దేశం చేయనున్నట్లు సమాచారం. అనంతరం నిర్వహించే ప్రజాసభలో కీలక ప్రకటనలు చేసే అవకాశముంది. అదే సమయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న సీఎం, ప్రాజెక్ట్ పునరుద్ధరణపై ప్రజలకు నమ్మకం కల్పించే ప్రయత్నం చేయనున్నట్లు తెలుస్తోంది.

### జగిత్యాలలో కేసీఆర్ సభ..

ఇదే రోజు జగిత్యాలలో మాజీ సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పెద్దగా ప్రజల్లోకి రాని ఆయన, ఇప్పుడు మళ్లీ సభల ద్వారా కార్యాచరణ ప్రారంభించనున్నడం రాజకీయంగా కీలకంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డిని జగిత్యాలలో జరిగే బహిరంగసభలో గులాబీ కండువా కప్పి కేసీఆర్ కారు ఎక్కించనున్నారు. ఇది ఇలా ఉంటే ఒకే రోజున ఒకవైపు ప్రస్తుత సీఎం ప్రాజెక్ట్ పర్యటన, మరోవైపు మాజీ సీఎం సభ – ఈ రెండు కార్యక్రమాలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయి. ప్రజల దృష్టి ఇప్పుడు ఈ రెండు కార్యక్రమాలపైనే కేంద్రీకృతమై ఉంది. 20న జరిగే పరిణామాలు రాష్ట్ర రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794